అందరికీ స్వచ్ఛ జలం



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి (ఫైల్)



జాండ్రపేటలో నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

- నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్వో ప్లాంట్లు
- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో తాగునీరు

సదుం: పుంగనూరు నియోజకవర్గవ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి చొరవ చూపారు. పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల్లో పలు చోట్ల వీటిని ఏర్పాటు చేసి మంత్రి ఇటీవలే ప్రారంభించారు. దీంతో మారుమూల గ్రామాలకు సైతం ఉచితంగా మినరల్ వాటర్ అందుతుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో ప్లాంట్ల సమాచారం

పుంగనూరు అర్బన్‌లో 10, రూరల్ మండలంలో 30, చౌడేపల్లెలో 19, సోమలలో 20, సదుంలో 19, పులిచెర్లలో 26, రొంపిచెర్లలో 7 ప్లాంట్‌లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి.

వసతుల కల్పనకు కృషి



మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా మౌలిక వసతుల కల్పనకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి కృషి చేస్తున్నారు. అలాగే ప్రతి పంచాయతీకి స్వచ్ఛమైన నీరు అందించేలా మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశారు.

–సోమశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు, సదుం

ఉచితంగా తాగునీరు



గతంలో స్వచ్ఛమైన నీరు కావాలంటే మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. లేకపోతే ప్రైవేటు వాటర్ ప్లాంటు నిర్వాహకులు గ్రామానికి వచ్చే వరకు వేచి ఉండాలి. ప్రస్తుతం మంత్రి చొరవతో స్థానికంగానే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య తీరింది. తాగునీరు ఉచితంగానే లభిస్తోంది.

–వెంకటరెడ్డి, బూరగమంద

ముస్లింల ఇస్తిమాకు సహకారం



ఇస్తిమా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పక్కన ఫక్రుద్దీన్ షరీఫ్, అలీమ్‌బాషా

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు: పుంగనూరులో ఈనెల 24, 25న నిర్వహించ తలపెట్టిన ముస్లిం మైనారిటీల ఇస్తిమా కార్యక్రమానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఇస్తిమా నిర్వహించనున్న ప్రాంతంలో చేస్తున్న ఏర్పాట్లను ముస్లింలతో కలసి ఆదివారం ఆయన పరిశీలించారు. ఇస్తిమా కార్యక్రమానికి మంచినీరు, విద్యుత్ వసతి అంతరాయం లేకుండా కల్పించాలని, అలాగే బందోబస్తు కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా నిర్వహించే మత బోధనలను శ్రద్ధగా ఆలకించి అల్లా బోధనల ప్రకారం జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఎలాంటి అవసరం వచ్చినా ముస్లిం మైనారిటీలకు తనవంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మైనారిటీ నాయకులు కిజర్‌ఖాన్, జావీద్, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

పుంగనూరు: మండలంలో చిలకావారిపల్లెలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు, జిల్లా అగ్రో సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్ల సంఘ అధ్యక్షుడు విజయారెడ్డిని మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఆయన తల్లి పద్మావతమ్మ మృతి చెందింది. ఆమె భౌతికకాయాన్ని మంత్రి సందర్శించి నివాళులర్పించారు. అలాగే మండలంలోని గడదేశి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రవికుమార్‌రెడ్డి మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను మంత్రి పెద్దిరెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమరనాథరెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, సచివాలయ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బోయకొండలో ధర్మ ప్రచార వారోత్సవాలు



భజన బృందం ప్రదర్శనను తిలకిస్తున్న ఈఓ, చైర్మన్ తదితరులు

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం ధర్మ ప్రచార వారోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఈఓ చంద్రమౌళి ప్రారంభించారు. దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రెడ్డెప్ప, మురళి వాయిద్య, భజన బృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించింది. భజన బృందం కార్యక్రమాలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు.

డ్వాక్రా సమావేశాలు వాయిదా

సదుం: మండలంలో 22, 23వ తేదీలలో నిర్వహించాల్సిన డ్వాక్రా సమావేశాలను 24, 25వ తేదీలకు మార్పు చేసినట్టు ఏపీఎం హరిప్రసాద్ తెలిపారు. మహిళా సంఘ సభ్యులు దీనిని గుర్తించాలని కోరారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న టెట్రా ప్యాకెట్లు, స్కూటీ, నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

పలమనేరు: అక్రమంగా తెస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసినట్టు పలమనేరు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు..స్థానిక దండపల్లె రోడ్డుకు చెందిన అసిరినాయుడు కర్ణాటక రాష్ట్రం నుంచి యమహా స్కూటీలో 192 టెట్రాప్యాకెట్లతో వస్తుండగా పోలీసులు ఆదివారం నాగమంగళం వద్ద అతడిని అరెస్ట్ చేశారు. టెట్రాప్యాకెట్లతోపాటు స్కూటీని సీజ్ చేశారు.

చెరువులో గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు



చెరువులో గాలిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కుప్పంరూరల్: స్నేహితులతో సరదాగా తెప్ప సాయంతో చెరువులోకి వెళ్లి గల్లంతైన కుప్పం మండలం, సామగుట్టపల్లెకు చెందిన సంజయ్ (27) ఆచూకీ కోసం ఆదివారం అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం రాత్రి సంజయ్ గల్లంతుకాగా, తల్లిదండ్రులు శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లు ఆదివారం మొత్తం చెరువులో సంజయ్ గాలించారురు. చెరువులో నీరు ఎక్కువగా ఉండడంతో ఆచూకీ తెలియరాలేదు. సోమవారం మరింత లోతుగా వెళ్లి గాలించనున్నట్టు అధికారులు తెలిపారు. కాగా, సంజయ్‌తో పాటు మద్యం సేవించి చెరువులోకి వెళ్లిన ఇద్దరు స్నేహితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం

పుస్తక ప్రదర్శనకు స్పందన

తిరుపతి సిటీ: భారతీయ విద్యాభవన్ ఆధ్వర్యంలో టీటీడీ సౌజన్యంతో శనివారం నుంచి ప్రారంభమైన పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఈ నెల 28వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఆదివారం నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటువంటి పుస్తక ప్రదర్శన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఎక్కువగా విద్యార్థులు, అభ్యర్థులు కొనుగోలు చేశారు.

వైఎస్సార్ సీపీతోనే బ్రాహ్మణుల అభ్యున్నతి



బ్రాహ్మణ నూతన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రామమూర్తి

పుంగనూరు: అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బ్రాహ్మణుల అభ్యున్నతికి కూడా తోడ్పాటునిస్తోందని స్థానిక బ్రాహ్మణ సంఘ కార్యదర్శి రామమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం పుంగనూరులో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా లేని విధంగా బ్రాహ్మణుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం సుమారు రూ.15లక్షల విలువ చేసే స్థలాన్ని కేటాయించిందని, ఇది మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి చొరవతోనే బ్రాహ్మణుల కల సాకారమైందన్నారు. వారికెప్పుడూ బ్రాహ్మణ సమాజం యావత్తూ రుణపడి ఉంటుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ బ్రాహ్మణుల అభివృద్ధికి దోహదం చేయలేదన్నారు. ఇబ్బందులకు పడుతున్న బ్రాహ్మణులను గుర్తించి ఆయన దిశగా తోడ్పాటుకు చర్యలు తీసుకోవడం మరువలేనిదన్నారు. రానున్న ఎన్నికల్లో తామంతా వైఎస్సార్ సీపీకి అండగా ఉంటామన్నారు. అనంతరం తహసీల్దార్ సీతారామన్, ఆర్ఐ ఫణీంద్రను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు కృష్ణమూర్తిరావు, సురేంద్రరావు, శ్రీనాథ్‌రావు, సరస్వతమ్మ, రమణరావు, పవన్, శివం తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడిగా సురేంద్రరావు

నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడిగా సురేంద్రరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రామమూర్తి, ట్రెజరర్‌గా ఎస్.ఫణీంద్ర, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రమణరావు, సుజాత, వెంకటప్రసాద్, సరస్వతమ్మ, గౌరవాధ్యక్షులుగా ఆర్‌కె.రామకృష్ణను, గౌరవ ఆర్థిక సలహాదారుగా ఉదయ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా సాయిపవన్, కృష్ణమూర్తి, శ్రీనాథరావు, మల్లికార్జునరావు, రాజేష్, గిరి, అశ్వర్థనారాయణ, సందీప్, మహేష్, ఉప్పలదడియం రాజేష్, పార్థసారధి, కృష్ణమూర్తి, వినోద్, రామమూర్తి ఎన్నికయ్యారు.

24న మండల సమావేశం

పులిచెర్ల(కల్లూరు): ఈనెల 24న బుధవారం పులిచెర్ల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్ తెలిపారు. సమావేశానికి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

- **నివాళి**



నివాళులర్పిస్తున్న ఎంపీపీ పురుషోత్తం రెడ్డి

రొంపిచెర్ల: వైఎస్సార్‌సీపీ నాయకులు కలికిరి వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మటోళ్లపల్లెలో వెంకటరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బండకిందపల్లె గ్రామ పంచాయతీలో పార్టీ కోసం ఆయన ఎనలేని సేవలు చేశారని స్మరించారు. వెంకటరెడ్డి కుమారుడు హరికృష్ణారెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కమలాకర్ రెడ్డి, రమణారెడ్డి, అన్సర్‌బాషా, అక్బర్ అలీ, సుధాకర్ రెడ్డి, శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



స్వయం సహాయక సంఘాల మహిళల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వరలక్ష్మి

గుడుపల్లె: ప్రభుత్వం మహిళలకు ప్రవేశ పెట్టిన పథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీపీ వరలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొడతనపల్లెలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా పథకానికి సంబంధించి స్వయం సహాయక సంఘ సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడారు. కొడతనపల్లె గ్రామ పంచాయతీలో 42 సంఘాల్లోని 420 మంది సభ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.98 లక్షల మంజూరు చేశారని, ఈ సొమ్ముతో ఆర్థికంగా ముందుకుపోవాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ప్రతి మహిళ స్వంత వ్యాపారాలు, పశుపోషణే కాకుండా, గ్రూపులుగా ఏర్పడి చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించవచ్చన్నారు. జగనన్న చేయూత, ఆసరాలతో పాటు మహిళలకు బ్యాంకు రుణాలు ఇస్తున్నారని, పథకాలను, రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబు పాల్గొన్నారు.

నేడు రాయలపేటలో ప్రత్యేక పూజలు

పెద్దపంజాణి: మండలంలో రాయలపేటలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేయనున్నామని ఆలయ ధర్మకర్త పట్టాభిరాం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠను పురస్కరించుకుని ఆలయంలోని సీతా రామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి మూల విరాట్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.



కోదండరామస్వామి ఆలయం

ఘనంగా కనుమ



కాటమరాజు వద్ద పూజలు చేస్తున్న మహిళలు



చిట్లాకుప్పకు నిప్పు పెట్టి పశువులను చుట్టూ తిప్పుతున్న గ్రామస్తులు

రొంపిచెర్ల: సంక్రాంతి పండుగలో భాగంగా కనుమ పండుగను రొంపిచెర్ల గ్రామ పంచాయతీలో ఆదివారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు పిల్లలందరూ చల్ల ఎత్తుకుని వెళ్లి చెరువులు, బావులలో నిమజ్జనం చేశారు. అనంతరం పశువులను చెరువులలో శుభ్రంగా కడిగి ప్రత్యేక అలంకరణ చేశారు. పశువుల దేవర వద్దకు ఊరేగింపు తీసుకెళ్లి, సాయంత్రం చిట్లాకుప్పకు నిప్పు పెట్టి పశువులను బెదిరించారు. పశువుల దేవర వద్ద కాటమరాజుకు ప్రత్యేక పూజలు చేశారు. టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

రోడ్డు ప్రమాదం : వ్యక్తికి గాయాలు

సదుం: రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం..రెడ్డివారిపల్లెకు చెందిన ఆంజనేయులు తన కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో బోయకొండకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో వస్తుండగా గొంగివారిపల్లె సమీపంలో ఒక ప్రైవేటు స్కూల్ మలుపు వద్ద ఆటో అదుపుతప్పి పడటంతో ఆంజనేయులు గాయపడ్డాడు. అతనిని సీహెచ్‌సీకి తరలించి, మెరుగైన వైద్యం కోసం 108లో పీలేరుకు తీసుకువెళ్లారు.

4న తిరుపతిలో బీసీల బహిరంగ సభ

తిరుపతి కల్చరల్: బీసీల ఆత్మగౌరవం కోసం, బీసీ యువత భవిష్యత్తు లక్ష్యంగా ఇచ్ఛాపురం నుంచి చేపట్టిన మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్ర ఫిబ్రవరి 4న తిరుపతిలో ముగియనున్న నేపథ్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. అణచివేతకు గురవుతున్న బీసీలకు బాసటగా బీసీ అట్రాసిటీ యాక్టును, ప్రైవేటు రంగంలో బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ల డిమాండ్‌తో తిరుపతిలో భారీ బహిరంగ సభ చేపడుతున్నట్లు తెలిపారు. జాతీయ బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకానమ్మ, నాయకులు తురక అమరనాథ్, జగన్నాథం, ప్రసన్నకుమార్, లక్ష్మణరావు, నారాయణస్వామి, దేవి పాల్గొన్నారు.

క్రికెట్ విజేత దుర్గసముద్రం



విన్నర్స్ దుర్గసముద్రం జట్టుతో అధికారులు

చౌడేపల్లె: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీల క్రికెట్‌లో విన్నర్స్‌గా దుర్గసముద్రం జట్టు, రన్నర్స్‌గా దిగువపల్లె జట్లు నిలిచాయని ఎంపీడీఓ సుధాకర్ ఆదివారం తెలిపారు. దాదేపల్లె సమీపంలోని క్రికెట్ క్రీడా ప్రాంగణంలో ఉత్కంఠభరితంగా క్రికెట్ పోటీలు జరిగాయి. విన్నర్స్, రన్నర్స్ జట్లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీడీ రామచంద్ర, వెంకటేష్, రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, సుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా.. హుషారుగా..



బైరెడ్డిపల్లె: మండలంలోని కూటాలవంకలో ఆదివారం మైలేరు పండుగ జోరుగా సాగింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాక కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి కూడా ఎద్దులను భారీగా తీసుకువచ్చారు. యువత ఉల్లాసంగా..ఉత్సాహంగా మైలేరు పండుగలో పాల్గొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులు చర్యలు తీసుకున్నారు.

కలసికట్టుగా పార్టీని గెలిపిద్దాం

- చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి
- గుడిపాలలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమావేశం



వైఎస్సార్ సీపీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న విజయానందరెడ్డి

గుడిపాల: రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కలసికట్టుగా పనిచేయాలని చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి కోరారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వారంలో ప్రతి బుధ, గురువారం మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధిని తెలియజేయాలన్నారు. అభివృద్ధి ఫలాలు పొందిన ప్రజలు ఆశీర్వదించాలని కోరుతామన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేశామని గర్వంగా ఇంటింటికీ వెళ్లి ఓటు అడిగే హక్కు తమకు ఉందన్నారు.

కుంభాభిషేకంలో విజయానందరెడ్డి



కుంభాభిషేక కార్యక్రమంలో హారతి ఇస్తున్న విజయానందరెడ్డి

గుడిపాల: వినాయకస్వామి కుంభాభిషేకంలో చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి హాజరై పూజలు చేశారు. ఆదివారం స్థానిక వినాయకస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 4గంటలకు వేదపారాయణం, కలశపూజ, విగ్రహప్రతిష్ఠ, గణపతి హోమం, మహా ప్రాణప్రతిష్ఠాపన, అష్టమంగళ దర్శనం, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ముఖ్యఅతిథి విజయానందరెడ్డికి వేదపండితుల ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీలు గోళ్ల హరిప్రసాద్, యోవాన్, చిట్టిబాబు, గోపి, సర్పంచులు మధుసూదన్‌రెడ్డి, మధుసూదన్ రాయల్, నవీన్, రమేష్, రవిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డెప్ప, కారిమేగన్, రవియాదవ్, రాజా, సంపత్, రామురెడ్డి, క్రిష్ణమూర్తి యాదవ్, యుగంధర్, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వానికి మట్టి అద్దం దర్పణం



కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

తిరుపతి కల్చరల్: సమకాలీన సామాజిక అంశాలు, తెలుగు భాష, సంస్కృతి, విద్య, ప్రకృతి, పర్యావరణం, కుటుంబ బంధాలు, మానవీ విలువల పతనంపై ప్రశ్నించే తత్వమే యువశ్రీ మురళీ మట్టి అద్దం కవితా సంపుటి అని ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖ అధిపతి రాజేశ్వరమ్మ అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యాయ సంఘ నేత యువశ్రీ మురళి కవితా సంపుటి మట్టిఅద్దం పుస్తకావిష్కరణ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం యూత్ హాస్టల్లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాజేశ్వరమ్మ, శ్వేత భవన్ పూర్వ సంచాలకుడు భూమన్ హాజరై మట్టి అద్దం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భూమన్ మాట్లాడుతూ పల్లెటూరి మట్టి వాసనలకు మట్టి అద్దం కవితలు దర్పణం పడుతాయన్నారు. పుస్తక సమీక్షకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు, తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాకం నాగరాజు, మన్నవ గంగాధరప్రసాద్, తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షురాలు గంగవరం శ్రీదేవి, గంటా మోహన్, శతావధాని ఆముదాల మురళి, సాహితీవేత్తలు, రచయితలు తమటం రామచంద్రారెడ్డి, గుండుపల్లి గోవిందయ్య, కలువకుంట రామమూర్తి, తోట వెంకటేశ్వర్లు, ఆకుల మల్లేశ్వరరావు, ఏడుకొండలు, మల్లారపు నాగార్జున, నడ్డి నారాయణ, పురుషోత్తమాచారి, మునిమోహన్ సిద్దారెడ్డి, దేవరాజులురెడ్డి, కన్నయ్య, అంకమనాయుడు తదిరులు పాల్గొన్నారు.